క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

రొంపిచెర్ల: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం బొమ్మయ్యగారిపల్లె పంచాయతీలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు రొంపిచెర్ల క్రాస్‌రోడ్డులోని శ్రీనివాస కల్యాణ మండపంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న నేతలు

పులిచెర్ల(కల్లూరు): దిగువపోకలవారిపల్లె పంచాయతీ ఎల్లంపల్లెకు చెందిన బాలసుబ్రమణ్యం (48) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. అతని కుటుంబసభ్యులకు వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా రూ.10వేలను ఎంపీటీసీ పోకల చంద్ర అందజేశారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యంరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్, నేతలు శ్రీనివాసులు, దామోదర్‌రెడ్డి, ఈశ్వరయ్య, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

గుడుపల్లె: అనారోగ్యం కారణంగా మృతిచెందిన కుటుంబానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ స్వంత నిధులతో రూ.10 వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. అనగర్లపల్లెకు చెందిన లక్ష్మమ్మ మృతిచెందారు. వారి కుటుంబానికి జెడ్పీటీసీ సభ్యుడు క్రిష్ణమూర్తి వెళ్లి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుశీల, ఎంపీటీసీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కుప్పం: వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా కుప్పం అటవీశాఖ కార్యాలయంలో విద్యార్థులతో వారోత్సవాలు నిర్వహించారు. ర్యాలీ చేశారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అటవీశాఖ అధికారి వైసీ రెడ్డి అందజేశారు.

సాయం చేసేందుకు ముందుంటాం

పలమనేరు: పట్టణంలోని మార్కెట్ కమిటీలో రైతుల సౌకర్యాల కోసం దాతలు ముందుంటామని తెలపడంపై స్థానిక ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సముద్రపల్లి పరాగ్ డెయిరీ నిర్వాహకులు మార్కెట్ వద్ద ఎల్ఈడీ డిజిటల్ బోర్డును శనివారం ఆయన ప్రారంభించారు. మార్కెట్ సెక్రటరీ సంజీవకుమార్, మండీ సుధ, వైస్ చైర్మన్ ఆంజినేయులు, డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపిక


మానస

చౌడేపల్లె: అండర్–17 బాలికల విభాగం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు చౌడేపల్లె మండలం పెద్దూరు ఉన్నతపాఠశాల విద్యార్థిని పెద్దూరు కురప్పల్లెకు చెందిన రామకృష్ణ కుమార్తె మానస ఎంపికైనట్లు హెచ్ఎం నాథమునినాయుడు శనివారం తెలిపారు. మానసను హెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయుడు పవన్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

గర్భసంచిలో నాలుగు కిలోల కణితి

పుంగనూరు: ఓ మహిళ గర్భసంచిలో నాలుగు కిలోల కణితిని డాక్టర్లు శనివారం తొలగించారు. సోమల మండలానికి చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పట్టణంలోని మురళి హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్ డాక్టర్ నిమితను సంప్రదించారు. ఆమె పరీక్షలు నిర్వహించి, గర్భసంచిలో ఉన్న నాలుగు కిలోల గడ్డను తొలగించారు. ఇది చాలా అరుదైన ఆపరేషన్ అని డాక్టర్ నిమిత తెలిపారు.

లోయలో పడ్డ వ్యక్తి మృతి

సోమల: లోయలో పడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. మండలంలోని పెద్ద ఉప్పరపల్లె సమీపంలోని దుర్గం కొండల్లో వెలసిన గార్గేయ మునీశ్వరస్వామి దర్శనానికి శుక్రవారం అయ్యప్ప మాల ధరించిన భక్తుల బృందం అక్కడికి చేరుకుంది. వారిలో పెద్ద పంజాణి మండలం వీరపల్లెకు చెందిన పురుషోత్తం(25) స్వామి వారిని దర్శించుకుని కొండపైకి వెళ్తుండగా జారి లోయలో పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ అతన్ని తోటి భక్తులు తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు.

ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం


ఉర్లవోబనపల్లెలో ఎమ్మెల్సీ భరత్


జవునపల్లి శిబిరంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. బల్ల పంచాయతీ పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఉచిత వైద్యం అందివ్వాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టారన్నారు. 366 మందికి ఉచితంగా వైద్యం, మందులు అందజేసినట్లు వైద్యాధికారి సాదియా తెలిపారు. అనంతరం వృద్ధులకు కంటి అద్దాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, తహసీల్దార్ మురళి, ఈఓఆర్డీ రాధాకృష్ణ, డా.అల్తాఫ్ హుస్సేన్, డా.లోకేష్, సర్పంచ్ విజయ్, రెస్కో డైరెక్టర్ థామస్, పీహెచ్ఎస్ ఆస్పత్రి వైద్యులు, విజలాపురం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పంరూరల్: ఉర్లవోబనపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కన్వీనర్ మురుగేష్, సర్పంచ్ అబ్బు పాల్గొన్నారు.

291 మందికి వైద్యపరీక్షలు

పెద్దపంజాణి: కొళత్తూరు ఎంపీయూపీ పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో 291 మందికి వైద్యాధికారులు అలాన్ రాయ్, మురళి, నందిని, మధు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. సర్పంచ్ రవికుమార్, ఎంపీపీ ఎన్.రెడ్డెప్ప, పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డి, ఎంపీటీసీ ఆదెమ్మ, మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఎంఈఓ–2 తులసీరామ్, ఈఓపీఆర్డీ శారదాదేవి, మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి, నేతలు మార్కొండయ్య, రమణ, హెచ్ఎం నగేష్, ఎంఆర్సీ సుధాకర్ పాల్గొన్నారు.

184మందికి వైద్య పరీక్షలు

పులిచెర్ల(కల్లూరు): కావేటిగారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్షలో 184 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి డా.జానకిరావు తెలిపారు. ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఈఓ తాతయ్య, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: నంజంపేట పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఇందులో వైద్యులు శివప్రతాప్, నీలిమ, మన్సూర్ అలీఖాన్, అన్నపూర్ణ 280 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముగ్గురిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. సర్పంచ్ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ముబారక్, ఎంపీటీసీ సభ్యుడు జిన్నా, అతావుల్లా, ఖయ్యూం, హరినాథ్ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: బండకిందపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 340 మందికి వైద్యపరీక్షలు చేసినట్లు రొంపిచెర్ల పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ కుమార్‌నాయక్ తెలిపారు. వైద్యులు రిజ్వాన్, దినేష్ కుమార్‌నాయక్, ఎంపీడీఓ రాజేంద్ర, ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, సర్పంచ్ అన్వర్‌బాషా, ఎంపీటీసీ లక్ష్మీ, నేతలు హరికృష్ణారెడ్డి, కమలాకర్‌రెడ్డి, ఆరోగ్యసిబ్బంది గాయత్రి, సుచిత్ర, గీతాశ్రీ, భారతి, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: బోయనపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో 217 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరినాథ్, ఎంపీడీఓ హేమ మాలిని, వైద్యాధికారి వంశీకృష్ణ, జెడ్పీటీసీ శ్రీనివాసులు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, సర్పంచ్ ఏవీ జయరాం, ఎంపీటీసీ రాజప్ప పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: దాసార్లపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో 245 మందికి రక్తపరీక్షలు, 94 మందికి కంటి పరీక్షలు, 7 రకాల ల్యాబ్ పరీక్షలు చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్, షాలిని పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: ఆమినిగుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 328 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం 97 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్‌శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్‌లు సావిత్రమ్మ, కదిరప్ప, తహసీల్దార్ మాధవరాజు, ఈఓపీఆర్డీ కృష్ణవేణి, ఎంఈఓ తిరుమలమ్మ, ఏసీడీపీఓ అమరజ్యోతి, సూపర్‌వైజర్లు రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సుకుమార్, వీఆర్వో మల్లికార్జునరెడ్డిపాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: జవునపల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఆయన పరిశీలించారు. సర్పంచ్ భారతమ్మ, డాక్టర్ రాజేష్, సుస్మిత, నేతలు, అధికారులు పాల్గొన్నారు.


శిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు


ఆమినిగుంటలో వైద్యశిబిరం

గుడుపల్లెలో..

గుడుపల్లె: దాసిమానిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నర్వహించారు. శిబిరంలో వైద్య బృందం జనరల్ సర్జరీ కావ్య, జనరల్ మెడిసన్ దీప్‌తేజ, డాక్టర్ యశ్వంత్‌రెడ్డి, డీపీఓ గంగాధర్ 267 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆయూష్ మాన్ భారత్ ఆరోగ్య ద్వారా ఇన్సూరెన్స్‌ను 68 మందికి అందించారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ తాజ్ మస్రూర్, ఈఓపీఆర్‌డీ శంకర్, సర్పంచ్ దేవరాజు, ఎంపీటీసీ రాజేశ్వరి పాల్గొన్నారు.

పేదరికం వైద్యానికి అడ్డుకారాదు

పలమనేరు: పేదరికం కారణంగా ఎవరికీ వైద్యం అడ్డుకాదనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అవసరమైన వారికి ఉచిత వైద్యాన్ని అందిస్తోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. ఆమేరకు మున్సిపాలిటీ పరిధిలోని పాతపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో 1,752 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. స్థానిక ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పట్టణ కన్వీనర్ జాఫర్, వైస్ చైర్మన్లు చాన్నా కమాల్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


రోగులకు పరీక్ష చేస్తున్న పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్


బైరెడ్డిపల్లెలో..


ఆమినిగుంటలో పౌష్టికాహార స్టాళ్లు


గుడుపల్లె: ఇన్సూరెన్స్ కార్డుల అందజేత


వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యాధికారి


కావేటిగారిపల్లెలో..


సోమల: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


బండకిందపల్లెలో..

జగనన్న నమ్మకం..చంద్రబాబు అబద్ధం


లక్కనపల్లెలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- మాజీ మంత్రి పరిపాలనలో అభివృద్ధి శూన్యం
- ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: మాటిస్తే..నిలబెట్టుకుంటారనే నమ్మకం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో ఉంటే.. అబద్ధాలు చెప్పి వంచనకు గురిచేసే నైజం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు ఉందని ఎమ్మెల్యే ఎస్.వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. లక్కనపల్లె, శెట్టిపల్లెలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 865 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాల సంక్షేమ లబ్ధిని వివరించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో రెండు రోజులుగా మాజీ మంత్రి అమరనాథరెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 50 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని చెప్పుకోవడం తప్ప ఆయన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామాల్లో ఏ మాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కళ్ల ముందే కనబడుతున్నా టీడీపీ నేతలు మాత్రం కల్లిబొల్లి మాటలను ప్రజలకు వివరిస్తున్నారన్నారు. ప్రజలు టీడీపీ నేతల మాటలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల క్రిష్ణమూర్తి, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు క్రిష్ణారెడ్డి, దేవేంద్రరెడ్డి, రమణారెడ్డి, వెంకటేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి

పెద్దపంజాణి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఎంపీపీ రెడ్డెప్ప, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంపై గృహసారథులు, పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. వైస్ ఎంపీపీ అంజమ్మ, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శంకరప్ప పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల కన్వీనర్

స్పెషల్ లోక్‌అదాలత్‌పై సమావేశం

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

పలమనేరు: పట్టణ సమీపంలోని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌కోర్టు ప్రాంగణంలో ఈనెల 21న జరిగే స్పెషల్ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి రవి శనివారం రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీఓ శివయ్య, తహసీల్దార్లు పాల్గొన్నారు.

వన్యప్రాణులతోనే మానవ మనుగడ


మాట్లాడుతున్న ఎఫ్ఆర్వో శివన్న

పలమనేరు: వన్యప్రాణులను కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎఫ్ఆర్వో శివన్న సూచించారు. పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జరిగిన జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు వన్యప్రాణుల రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ మహమూద్, ఫారెస్ట్ అధికారులు సురేంద్ర, సుకుమార్, రవేష్ పాల్గొన్నారు.

జీవన శైలితో మార్పులు తేవాలి

రొంపిచెర్ల: ప్రజలు జీవన శైలితో పర్యావరణంలో మార్పులు తీసుకు రావాలని రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సరళ అన్నారు. ఆమె పర్యావరణంపై రొంపిచెర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించి, బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదర్శ పాఠశాల చైర్మన్ మీనాక్షి పాల్గొన్నారు.


ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యా ఉపకరణాల పంపిణీ

వి.కోట: మండలంలోని గోవిందనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్స్, పెన్సిల్స్‌ను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తనయుడు నరేంద్ర పంపిణీ చేశారు. జెడ్పీ చైర్మన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయనకు అభిమానులు, కార్యకర్తలు కానుకగా అందించిన నోట్‌బుక్స్, విద్యాఉపకరణాలను అన్ని పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.


బుక్స్ పంపిణీ చేస్తున్న నరేంద్ర

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: ప్రతిఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని ఎమ్మెల్యే ఎస్.వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పేర్కొన్నారు. లక్కనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ వణ్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వణ్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీ ప్రాంతంలో వృక్షాలను విరివిగా పెంచాలన్నారు. భావితరాల్లో వన్యప్రాణులు కనుమరుగయ్యే అవకాశం ఉందని, దీంతో చెట్లు బాగా పెంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, సర్పంచ్ క్రిష్ణారెడ్డి, ఎఫ్ఆర్ఓ శివన్న, ఎఫ్ఎస్ఓలు సురేంద్ర, సుకుమార్, వేణుగోపాల్‌రెడ్డి, హెచ్ఎం రామాంజులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎమ్మెల్సీ భరత్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సచివాలయ కన్వీనర్లకు సూచించారు. శనివారం రామకుప్పం సమీపంలోని ఆకందగానిపల్లిలో మండల స్థాయి సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజులు చాలా కీలకమని పార్టీ శ్రేణులు సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఒలింపిక్స్ మెడల్స్ లక్ష్యంగా పెట్టుకోవాలి

కుప్పంరూరల్: క్రీడాకారులు విద్యార్థి దశ నుంచే ఒలంపిక్స్ లక్ష్యంగా పెట్టుకుని సాధన చేపట్టాలని చిత్తూరు భరత్ అన్నారు. శనివారం కుప్పం మండలం కొత్తయిండ్లు ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలను ప్రారంభించారు. సర్పంచ్ కుమారస్వామి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేశారు. మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, మదన్‌కుమార్, హెచ్ఎం మార్కొండనాయుడు పాల్గొన్నారు.

వలంటీర్ల బాధ్యత పెరిగింది

కుప్పం: నాలుగేళ్లపాటు ఎంతో బాధ్యతగా పనిచేసి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసిన వలంటీర్ల బాధ్యత మరింతగా పెరిగిందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేసే ప్రక్రియలో వలంటీర్లు కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రస్తుతం వలంటీర్ల పనితీరు బాగుందని, రాబోయే ఆరు నెలల్లో మరింత బాధ్యతగా పనిచేయాల్సి ఉందన్నారు. వలంటీర్లకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ శరవణ, మండల కన్వీనర్ మురుగేష్ పాల్గొన్నారు.